




దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 185 గురువారం 10-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


# స్థానిక ఎన్నికలు..
# బీసీ రిజర్వేషన్లు!

**నేడు క్యాబినెట్ భేటీలో చర్చ ప్రధానంగా వీటిపైనే**

**గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్, జీవో జారీకి అవకాశం!**

**బనకచర్ల, రాజీవ్ యువ వికాసంపైనా చర్చ**



**హైదరాబాద్, జూలై 9:** రాష్ట్ర మంత్రివర్గం గురువారం భేటీకానుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు అం శాలను క్యాబినెట్ చర్చించనుంది. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారు. హైకోర్టు ఇచ్చిన గడువు మేరకు వారం రోజుల్లో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేయాల్సి ఉంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అయితే బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవలే అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఇది కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలన్న అంశంపై సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్‌ను జారీ చేయించి, జీవోను తీసుకురావాలని యోచిస్తోంది. దీనిపై క్యాబినెట్‌లో చర్చించి, ఒక నిర్ణయానికి రానున్నారు. వివాదాస్పదమైన బనకచర్ల ప్రాజెక్టుపైనా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. నికరజలాలు కాకుం డా సముద్రంలో వృథాగా కలిసే వరద నీటిని తెలుగురాష్ట్రాలు వినియోగించుకుందామం టూ ఏపీ సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు. అయితే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడంపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. రాజీవ్‌యువ వికాసం పథకంపైనా చర్చ జరిగే అవకాశముంది. దీని కింద నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించినా లబ్ధిదారులను ఖరారు చేయలేదు. వైద్య కళాశాలలకు మౌలిక సదుపాయాల కల్పన అంశం కూడా చర్చకు రానుంది.

**300 తీర్మానాల్లో ఎన్ని అమలయ్యాయి?**

గత క్యాబినెట్ సమావేశాల్లో చర్చకు వచ్చి న అంశాలను కూడా గురువారం జరగనున్న సమావేశంలో చర్చించనున్నారు. తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరును సమీక్షించనున్నారు. ఈ మేరకు క్యాబినెట్ సమావేశాల్లో తీసుకుంటున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు సమీక్ష చేసి వాటి అమలును పర్యవేక్షించాల ని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఇప్పటి వరకు మంత్రి మండలి తీసుకున్న సుమారు 300లకుపైగా నిర్ణయాలను ఆయా శాఖల వారీగా ఎంత మేర అమలు చేశారనే దానిపై బుధవారం ప్రభుత్వం నివేదిక తెప్పించుకున్నట్లు తెలిసింది. సచివాలయం, మంత్రివర్గస్థాయిలో నిర్ణయాలు, ఆదేశాలు 90శాతంపైగా అమలైనా.. జిల్లా స్థాయి లో అమలు ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ వివరాలపై నేటి క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేకం గా చర్చించే అవకాశమున్నట్లు సమాచారం.

## హ్యామ్ రోడ్లతో 50% రోడ్లకు మోక్షం!

**సీఎం ఆమోదంతో టెండర్ల ప్రక్రియ: మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్, జూలై 9 :** మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు అనుసంధానం పెరగడంలో హ్యామ్ రోడ్లు కీలక పాత్రను పోషిస్తాయని, వాటితో రాష్ట్రంలో 50 శాతం రహదారులకు మోక్షం కలుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా రాష్ట్రాన్ని విభజించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదంతో టెండర్ల ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో బుధవారం సెక్రటేరియట్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... జాతీయ రహదారుల నిర్మాణంలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాల ప్రకారమే రాష్ట్రంలో హ్యామ్ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. పదేళ్లపాటు చెక్కు చెదరకుండా ఉండేలా వీటి నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. జాతీయ రహదారి-65 పనుల పురోగతిని కోమటిరెడ్డి సమీక్షించారు. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రీజినల్ రింగురోడ్డు(ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం ఆమోదం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదీని, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేస్తామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్, కాంగ్రెస్

**రైతు భరోసా అందించడంలో రేవంత్ విఫలం**

**భద్రాచలం ఈవోపై దాడిని ఖండిస్తున్నాం**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**



**గజ్వేల్/హైదరాబాద్, జూలై 9**

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ ప్రత్యామ్నాయంగా బీజేపీని ప్రజలు చూస్తున్నారని తెలిపారు. బీజేపీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, అందుకే అధికార పార్టీనీ విడిచి, యువత, మహిళలు, ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని చెప్పారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మునిసిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఆయన అనుచరులతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎసకు చెందిన 200 మంది కార్యకర్తలు బుధవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందో లేదో అర్థం కావడం లేదని, సీఎం ఢిల్లీ టూర్లు తిరగడం.. బీజేపీని తిట్టడం తప్ప చేసిందేమీ లేదన్నారు. పెన్షన్లు, రైతు భరోసా పంపిణీలో రేవంత్ విఫలమయ్యారని ధ్వజమెత్తారు.

# డీఎంఎఫ్‌ను మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లండి

**మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపండి**

**యాస్పిరేషనల్ జిల్లాల కలెక్టర్ల వద్ద రూ.32 వేల కోట్ల నిధులు**

**డీఎంఎఫ్ వర్క్‌షాపలో కిషన్ రెడ్డి**



**న్యూఢిల్లీ, జూలై 9 :** డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్(డీఎంఎఫ)ను ఆయా జిల్లాల కలెక్టర్లు మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. యాస్పిరేషనల్ జిల్లాల అభివృద్ధి కోసం కలెక్టర్ల వద్ద రూ.32 వేల కోట్లున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. బుధవారం ఢిల్లీలో జరిగిన డీఎంఎఫ్ వర్క్‌షాపలో కిషన్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా 646 డీఎంఎఫలుండగా.. వాటిలో సుమారు రూ.లక్ష కోట్లు జమ చేశామని, దాదాపు రూ.90 వేల కోట్లు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశామని తెలిపారు. యాస్పిరేషనల్ జిల్లాల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన 'యాస్పిరేషనల్ డీఎంఎఫ్ ప్రోగ్రాం'లో భాగంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యమిచ్చామన్నారు. ప్రస్తుతం దేశంలోని 112 యాస్పిరేషనల్ జిల్లాల్లో 106 డీఎంఎఫ్ యాస్పిరేషనల్ జిల్లాలున్నాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్ల వద్ద ఉన్న రూ.32 వేల కోట్ల నిధుల సద్వినియోగానికి ప్రణాళికలు రూపొందించాలని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. డీఎంఎఫ్‌తోపాటు సీఎసఆర్, ప్రభుత్వ పథకాలు, మైన్ మూసివేతకు సంబంధించిన కార్యక్రమాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని చెప్పారు. డీఎంఎఫ్ ఎగ్జిబిషన్లలో స్వయం సహాయక సంఘాలు, మహిళలు, యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. దేశంలో 70శాతం విద్యుత్ బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోందని, తద్వారా రాయల్టీగా వచ్చే నిధులను డీఎంఎఫ్ ద్వారా స్థానిక ప్రజల సంక్షేమానికి వినియోగించాలని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా అన్ని రాష్ట్రాల్లో డీఎంఎఫ్ ద్వారా విస్తృతంగా కార్యక్రమాలు జరుగుతు న్నాయని, ఇటీవలే తెలంగాణ సవరించిన డీఎంఎఫ్ సూచనలు అమలు చేస్తోంద న్నారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా మైనింగ్ ప్రభావిత ప్రాంతాలకు న్యాయం చేసేందుకు ప్రజాప్రతినిధులతో కలెక్టర్లు సమన్వయం చేసుకుని కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ మైనింగ్‌ను అరికట్టడంలో ఇదెంతో ఉపయోగకరమన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. తర్వాత రాష్ట్రాల పనితీరును అభినందిస్తూ ప్రశంసపత్రాలు అందజేశారు. అంతకు ముందు జన్‌పథ్‌లో ఏర్పాటు చేసిన డీఎంఎఫ్ ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే యోచనలో కేంద్రం**

**ప్రధాన పార్టీలతో సంప్రదింపులు**



**న్యూఢిల్లీ, జూలై 9:** ఇంట్లో పెద్ద మొత్తంలో కరెన్సీ నోట్ల కట్టలు బయటపడడంతో అవినీతి ఆరోపణలు ఎదు ర్కొంటున్న సీనియర్ న్యాయ మూర్తి, జస్టిస్ యశ్వంత్ వర్మపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. ఈ తీర్మానానికి ప్రతిపక్షాల మద్దతు లభిస్తుందని ఆశిస్తోంది. లోక్‌సభలో ఓ తీర్మానం ప్రవేశపెట్టాలంటే దానికి మద్దతుగా కనీసం 100 మంది ఎంపీలు సంతకాలు చేయాలి. ఈ సంతకాల సేకరణ ప్రక్రియ ఇప్పటికే మొదలైనట్టు సమాచారం.

## ప్రియాంకను కలిసిన డీకే

న్యూఢిల్లీ: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీ ని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు 'ఇక్కడకు వచ్చాను' అంటూ క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తానూ కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు. డీకే శివకుమార్ సైతం తనకు మరో దారి లేదని, అధిష్ఠానం నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. కాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయానంతరం చెరో రెండున్నరేళ్ల సీఎంగా ఉండేందుకు ఈ ఇద్దరు నేతల మధ్య అవగాహన కుదిరిందనే ప్రచారం మొదట్నించీ జరుగుతోంది.

# కాలపరీక్షను తట్టుకుని నిలిచిన స్నేహబంధం

**నమీబియా పార్లమెంటులో ప్రధాని ప్రసంగం**

**మోదీకి ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం**

**ఇంధనం, ఆరోగ్యం తదితర రంగాల్లో ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు**




**విండ్‌హొూక్, జూలై 9:** ప్రధాని మోదీకి నమీబియా అత్యున్నత పౌర పురస్కారం అందజేసింది. విండ్‌హొూక్‌లో జరిగిన కార్యక్రమంలో ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్ అవార్డును నమీబియా అధ్యక్షురాలు నెటుంబో ప్రధాని మోదీకి బహూకరించారు. అనంతరం నెటుంబోతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఇంధనం, ఆరోగ్య రంగాలతో సహా నాలుగు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా ప్రధాని నమీబియా పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. రెండు దేశాల మధ్య స్నేహబంధం కాలపరీక్షను తట్టుకొని నిలబడిందన్నారు. భారత్‌కు చీతాలు ఇచ్చినందుకు నమీబియాకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోదీ ప్రసంగిస్తున్నంత సేపు నమీబియా పార్లమెంట్ సభ్యులు బల్లలు చరుస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి నమీబియా పార్లమెంట్ సభ్యులంతా లేచి నిల్చుని అభివాదం(స్టాండింగ్ ఒవేషన్) చేశారు. అంతకుముందు నమీబియా చేరుకున్న ప్రధాని మోదీకి ఆ దేశ అధ్యక్షురాలు నెటుంబో.. విండ్‌హొూక్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. కళాకారులు డప్పులు కొడుతూ, నృత్యం చేశారు. ఈ సందర్భంగా మోదీ కళాకారుల దగ్గరకు వెళ్లి వారి డప్పును కొడుతూ అక్కడి వారందరినీ ఉత్సాహపరిచారు.

## నేడు మళ్లీ సిట్ ముందుకు ప్రభాకర్‌రావు?

**ఫోరెన్సిక్ ల్యాబ్‌కు ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్**

**ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి పిలుపు**



**హైదరాబాద్, జూలై 9:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుల నుంచి వాంగ్మూలాల సేకరణ చాలా వరకు పూర్తి కావడంతో ట్యాపింగ్ సూత్రధారి ప్రభాకర్‌రావును గురువారం మరోసారి విచారణ చేయడానికి సిట్ అధికారులు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. గత విచారణలో ప్రభాకర్‌రావు నుంచి స్వాధీనం చేసుకున్న ఒక లాప్‌ట్యాప్, ఒక ఫోన్‌ను ఫొరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి సిట్ అధికారులు పంపారు. ప్రభాకర్‌రావు రెండు ఫోన్లను ఉపయోగిస్తుండగా ఒక ఫోన్‌ను మాత్రమే అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరో ఫోన్ ప్రస్తుతం తన వద్ద లేదని, దానిని అమెరికాలో మర్చిపోయానని ప్రభాకర్‌రావు చెబుతున్నట్లు సమాచారం. ఆఫీసుకు సంబంధించిన ఫోన్ అధికారులకు అందగా.. వ్యక్తిగత ఫోన్ ఇంకా అందలేదని తెలుస్తోంది. స్వాధీనం చేసుకున్న ఫోన్లో డేటా డిలీట్ అయి ఉండటంతో ల్యాబ్‌లో నిపుణుల ద్వారా డేటా రిట్రీవ్ చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు సిట్ అధికారులు ఫోన్ చేసి మరోసారి విచారణకు రావాలని కోరారు. అయితే, తన కాలికి శస్త్ర చికిత్స జరిగినందున ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నట్లు సిట్ అధికారులకు ఆయన తెలిపారు.

# గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం పై బ్యాంక్ అధికారుల అవగాహన

## కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు సురక్షితం..



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 9**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుజాతనగర్ మండలంలో గల 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీలో, మంగళవారం రోజున గ్రామస్థాయి,జన సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్బిఐ, టి జి వి బ్యాంక్ ల అధికారులు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన,ఈ యొక్క కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలుఎలా పనిచేస్తాయో, గ్రామ ప్రజలకు వివరించారు. బ్యాంక్ అధికారులు , కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుతమైన బీమా పథకాలు అని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎం ఎస్బివై ) ఈ పథకం కింద రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని, దీనికి కేవలం ఒక సంవత్సరానికి 20 రూపాయలు (18 నుండి 70 )సంవత్సరాల వయసు గలవారు చెల్లిస్తే సరిపోతుంది అని, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన (పిఎం జె జె బి వై) పథకం,దారిద్ర రేఖకు దిగువన ఉన్న ఈ పథకం కింద, రెండు లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని దీనికి గాను,436 రూపాయలు(18-50)సం! వయసుకు అనుగుణంగా పాలసీని పాలసీదారులు వార్షికంగా చెల్లిస్తే సరిపోతుంది. గ్రామ ప్రజలు ఈ అమూల్యమైన అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని . ఇటువంటి పథకాలు ప్రవేశపెట్టిన ందుకు స్థానిక ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బీమా ఎంచుకోవాల్సిందిగా బ్యాంక్ అఫ్ బరోడా అధికారి ఈ. నరేందర్, యస్ బి ఐ.డిస్ట్రిక్ట్ మేనేజర్, వి. రామిరెడ్డి. టీజీవి బ్యాంక్ మేనేజర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,టూ ఇంక్లైన్ పంచాయితీ కార్యదర్శి, నర్మదా,మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, గరీబ్ పేట మాజీ సర్పంచ్ మాలోత్ రాములు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుమారుని జ్ఞాపకార్థం జి పి, హెల్త్ సెంటర్ సబ్ స్టేషన్, బడి పిల్లలకు కుర్చీల వితరణ

## తల్లి దండ్రుల అనుమతి లేకుండా ఈతకు వెళ్లి తల్లి దండ్రులకు అన్యాయం చెయ్యొద్దు..

## ఈసం పెల్లిసంధ్య సాయి కుమార్ దంపతులు

**తొలి సమయం మహబూబాబాద్ జులై 9:**
పిల్లలు తల్లిదండ్రుల అనుమతి లేకుండా ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోవద్దు తల్లిదండ్రులకు అన్యాయం చేయొద్దు అని ఈసం పెళ్లి సంధ్య సాయికుమార్ దంపతులు బడి పిల్లలను కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాదరి కుమార్ రెడ్డి మెమోరియల్ హై స్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న పిల్లలకు మరియు ఉపాధ్యాయులకు ఒక నోట్బుక్ పుస్తకము పెన్ను బహుకరించడమే కాక ఇనుగుర్తి మండలం చిన్న ఉపారం గ్రామపంచాయతీకి సబ్ స్టేషన్, మరియు హెల్త్ సెంటర్ కు కుర్చీల వితరణ చేశారు... ఈ సందర్భంగా సంధ్యా సాయికుమార్ దంపతులు మాట్లాడుతూ... పిల్లలు తల్లిదండ్రులకు పంట రాశుల వంటి వారని. పిల్లలు తల్లిదండ్రుల ముందే చనిపోతే ఆ బాధ ను తట్టుకునే శక్తి ఉండదని, తల్లిదండ్రులకు చెప్పకుండా, ఈతకు వెళ్లి మా కుమారుడు చనిపోయాడని కన్నీరు పెట్టారు, అందుకే మా బాబు లాగా మీరు ఎవరు కూడా తల్లిదండ్రుల దుఃఖానికి కారణం కాకూడదని సందేశం ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను జాగ్రత్తగా గమనించాలని హితవు పలుకుతూ చేతులు ఎత్తి దండం పెట్టారు ఈ కార్యక్రమం లో ఈ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంతన్ రామరాజు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కమ్మగాని కృష్ణమూర్తి సీనియర్



జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు టిజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయదీర్ సాక్షి రిపోర్టర్ ఏకాంబరం రిలయన్స్ స్టోర్ మేనేజర్ బొడ్డు మహేందర్ కళాకారుడు మిట్ట %గడుపు భరత్ వెంకన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు ఇల్లందు న్యాయవాదుల సంఘీభావం



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జూలై 9**
ఇల్లందు కోర్టు ఆవరణంలో దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో కార్మిక వ్యతిరేక విధానాలపై కేంద్ర వైఖరిని ఖండిస్తూ ఇల్లందు బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన వ్యక్తం చేసి సంఘీభావం తెలిపినారు కార్మికులు ఎంతో కష్టపడి సాధిం చుకున్న కార్మిక చట్టాలను విభజన చేసి కార్మికుల హక్కులను హరించడమే అని కోడులుగా విభజించిన కార్మిక చట్టాలను వెంటనే రద్దుచేసి యధాస్థితికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ముందు చూపులేని చర్యలు చేపట్టినట్టయితే రైతు, కార్మిక సంఘాలన్నీ కలుపుకుపోయి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రైతంగానికి, కార్మిక సంఘాలకు ఎల్లప్పుడూ మా బార్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అధ్యక్షులు కే. ఉమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జునరావు , పి. కరుణాకర్ పి. గోపీనాథ్, దంతాల ఆనంద్, కొండ నారాయణ, మామిడి సత్య ప్రకాష్ ,బి. రవికుమార్ నాయక్ టీ. మహేశ్వరరావు, పి. అనిల్ కుమార్ , ఎస్. బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు

# పేదల కళ్ళలో ఆనందం నింపిన పొంగులేటి శ్రీనన్నకు ఋణపడి ఉంటాం : రూప్లా నాయక్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి, జూలై 09**
గుడి లేని ఊరు ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇళ్ళు లేని గ్రామం ఉండకూడదనే లక్ష్యంతో, నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమంటు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పట్టాలను ఇచ్చిన రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్నకు ఋణపడి ఉంటామని రూప్లా నాయక్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామస్తులు గత పదేళ్లుగా పక్కా ఇళ్ల కోసం ఎదురు చూసారని, గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూమ్ ఇస్తామన్న నాయకుల మాటలు నమ్మితే వాళ్ళు నట్టేటా ముంచారన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ పొంగులేటి శ్రీనన్న ఇచ్చిన హామీ మేరకు నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ



కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనన్నకు ఋణపడి ఉంటామని లబ్ధిదారులు ముక్త కంఠంతో అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని పనులు చేస్తూ రాబోయే రోజుల్లో కూడ మిగిలిన అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని రూప్లా నాయక్ అన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు

## సంఘిబావం తెలిపిన రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్




**జనగాం జిల్లా జులై 9 తొలి సమయం న్యూస్**
జనగాం జిల్లా కమిటీ అధ్యక్షుడు నీల నరేష్ బాబు అధ్యక్షతన ర్యాలీకి మద్దతుజనగాం దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జనగాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. జిల్లా కమిటీ అధ్యక్షులు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ పాల్గొన్నారు ఫెడరేషన్ నాయకులు జనగాం రైల్వే స్టేషన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ జనగాం జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని కోరారు. 30కి పైగా కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ల ను మనపైన బలవంతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది అని ధ్వజమెత్తారు .జర్నలిస్టుల హక్కులను కాలరాసేచట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ, జానకి రాము, బచ్చన్నపేట మండలం అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, నరేష్ రంజిత్ గోవర్ధన్ , గోవర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా పోడు సాగు చేయవద్దు

- చెట్టు కొట్టడం కాదు చెట్టు నాటడం అలవర్చుకోవాలి
- ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య.



**తొలి సమయం, ఇల్లందు.జులై,09.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం పూసపల్లి, రొంపేడు ప్రాంతంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇల్లందు ఫారెస్ట్ డివిజన్ అధికారి కరుణాకర చారి ఇల్లందు డిఎస్పి చంద్రభాను తదితరులు పాల్గొన్నాడు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా చెట్లను పెంచడం ఏ లక్ష్యంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నాడు. కొత్తగా ఎవరు సాగు చేయవద్దని అటవీశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వన మహోత్సవం చెట్లను కూడా ఎవరు తొలగించవద్దని ఇప్పటివరకు ఉన్న పోడు సాగుతో వ్యవసాయం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నాడు. అడవుల తోటే మానవుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని చెట్టు కూడా ఒక మనిషి లాంటిదేనని ఎమ్మెల్యే తెలిపాడు

# జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

## మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన పొదెం వీరయ్య



**తొలి సమయం భద్రాది కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి జూలై 9**
భద్రాద్రి జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని తెలం గాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన వనమహో త్సవం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్యస్థానిక నాయకులు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మొక్కలు నాటడంతో భాద్యత తిరిపోదని ఆ మొక్కలను కాపాడి రాబోయే తరాలకు అందించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, పీసీసీ డెలిగేట్లు, అన్ని అనుబంధ సంఘాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా అటవీ శాఖ అధికారులు, కొత్తగూడెం - పాల్వంచ డివిజనల్ మేనేజర్లు, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త పిలుపులో భాగంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సీపీఐ,ఏఐటీయూసీ సంఘ నాయకులు







**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం జూలై 9**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెలో సీపీఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు నాయక్ మాట్లాడుతూకార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసనగా సార్వత్రిక సమ్మె చేయడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా కోడ్ లను రూపొందించిందని తెలిపారుఈ యొక్క కార్యక్రమంలోసీపీఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, కుమారి వీర హనుమంతరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు,సీపీఐ మండల సహాయ కార్యదర్శి పొదిల శ్రీను,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్,మాజీ ఎంపీటీసీ మూడు గణేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు భూక్య మదన్ సింగ్, రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి ధర్మారావు,సీపీఐ మండల నాయకులు దండు నాగేశ్వరావు, బొడ్డు కేశవరావు, వీర్ల దుర్గాప్రసాద్, కుమారి కృష్ణ, దొడ్డ వెంకన్న, భూక్య రవి,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తికి భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎంపీ రవిచంద్ర నివాళులు

తొలి సమయం వరంగల్ జూలై 9



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెంలో మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ (తేదీ: బుధవారం తెల్లవారుజామున) కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయలుదేరి కరకగూడెం చేరుకొని రేగా కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) గారితో ఫోన్ ద్వారా మాట్లాడించి, కాంతారావుతో పరస్పరం మాట్లాడేలా చేశారు. మాతృమూర్తి మరణవార్తపై కేసీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాంతారావును మనోధైర్యంతో ఉండాలని ఓదార్చారు. అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు."లక్ష్మీనర్సమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని" కేసీఆర్, ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

## డెర్మటాలజిస్ట్ డాక్టర్ రామచంద్ర ధరక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



తొలి సమయం వరంగల్ జూలై 9

వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ చర్మవ్యాధి నిపుణుడు డాక్టర్ రామచంద్ర ధరక్ మాతృమూర్తి ఇటీవల మరణించడంతో,ఈరోజు (మంగళవారం) వారు నివసిస్తున్న 22వ డివిజన్లోని నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ తుమికీ రమేష్, గోవిందరాజు దేవస్థానం మాజీ డైరెక్టర్ బ్రిజ్జు గోపాల్ లాహోతి హాజరై, డాక్టర్ రామచంద్ర ధరక్‌కు సంతాపం తెలియజేశారు. మాతృమూర్తి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.

## వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మౌలిక వసతుల కల్పనకు సూక్ష్మ ప్రణాళిక నివేదికను అందజేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**నిర్మాణ పనులు, ఆయా విభాగాల కేటాయింపు పై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం**

తొలి సమయం వరంగల్ జులై 9



వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ఆయా క్లినికల్ విభాగాల్లో వసతుల కేటాయింపునకు సంబంధించిన వివరాలతో కూడిన సూక్ష్మ ప్రణాళిక నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోనిసమావేశపు హాలులో వైద్యాధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశమైనిర్మాణ పనులను, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ రేడియాలజీ పాథాలజీ ఫోరెన్సిక్, ఆనిస్థీషియా బయో కెమిస్ట్రీ ఫారెన్సిక్ మెడిసిన్, తదితర క్లినికల్ విభాగాలకు భవనాలలో కేటాయించిన అంతస్తుల వారిగా గదులు, ఇంకను ఇతర విభాగాల ఏర్పాటు కొరకు కావలసిన గదులు, సంబంధిత క్లినికల్ విభాగాల కు అవసరమగు మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు.అనంతరం సూపర్ స్పెషాలిటీ భవనంలో ప్రాథమికంగా కేటాయించిన ఆసుపత్రిలోని వివిధ అంతస్తులలో వివిధ విభాగాల వైద్యాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో అంతస్తుల వారిగా ఆయా క్లినికల్ విభాగాలకు కేటాయించిన గదులను పరిశీలించి సమర్థ వంతంగా నిర్వహించుటకు కావలసిన సదుపాయాల గురించి సూక్ష్మ ప్రణాళిక నివేదికను సమర్పిచాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ వివిధ క్లినికల్ విభాగాల కేటాయింపునకు కావలసిన అంశాలను తెలియజేస్తూ సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసి ఉంచాలని ఆయా శాఖాధిపతులకు సూచించారు. త్వరగా సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసినట్లయితే ఆయా శాఖలకు కేటాయించాల్సిన వనరులు, వసతులు కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ పరికరాలను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలన్నారు. దీనికితోడుగా అవసరమగు కొత్త పరికరాలు సంబంధిత శాఖ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏ అంతస్తులో ఏయే విభాగాల్లో వసతులు ఉండాలో ఆ సూక్ష్మ ప్రణాళికలో ఉండాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నివేదించే సూక్ష్మ ప్రణాళిక గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంజిఎం సుపరింటెండెంట్ కిశోర్, ఎల్ అండ్ టి అధికారి శరవరన్, జిల్లా ఆర్ అండ్ బి. అధికారి రాజేందర్, టీఎస్ ఎంఐడిసి డీఈ, ఆర్ఎంవోలు, వివిధ విభాగాల వైద్య శాఖాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మికులపై బానిసత్వం విడనాడాలి




తొలి సమయం దంతాలపల్లి జూలై 09

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దంతాలపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ భువన కార్మిక సంఘం దంతాలపల్లి మండ అధ్యక్షుడు అధ్యక్షుడు కార్పాటి వెంకన్న ఆధ్వర్యంలో ,అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు ప్రదర్శనగా వెళ్లి అక్కడ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ,కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ ,కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ట్రేడ్ యూనియన్స్ పిలుపునిచ్చాయి. ఈ సమ్మెను దంతాలపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు,కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల ను బానిసత్వంలోకి నెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాలుగా బిగించారన్నారు. పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రోజుకు 12 గంటల పని దినాన్ని అమలు చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ధరలను అదుపు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పే విధంగా నేషనల్ మానిటర్ పైపులైజేషన్ NMP పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. యువతకు ఉపాధి చూపడంలో మోడీ ప్రభుత్వం విఫలం అవడంతో పాటు ఉన్న ఉద్యోగాలకు కూడా మోడీ ప్రభుత్వం ఊడగొడుతుందని ఎద్దేవా చేశారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేసి. సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించి రోజుకి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం రైతాంగ హక్కుల కోసం ఉపాధి హామీ కూలీల డిమాండ్ల సాధన కోసం యువతకు ఉపాధి ఉద్యోగాల సదనకై సాగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమంలో మండల కోశాధికారి తప్పట్ల శంకర్, గుమ్మడవెల్లి బాబు, లంజపల్లి ఉపేందర్, ద్రిశెట్టి గూడెం గ్రామ అధ్యక్షుడు గురుజాల వెంకన్న, రేపు గ్రామ అధ్యక్షులు బేతమల్ల దేవ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జులై 13 న జరిగే పెన్షన్ దారుల సదస్సు విజయవంతం చేయండి

తొలి సమయం దంతాలపల్లి జులై 9

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర సమావేశం హౌసింగ్ బోర్డ్ కాలనీ కమ్యూనిటీ హాలో నిర్వహించారూ ఈ సమావేశానికి బేథోల్ కిరణ్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులు గా ఇసినపల్లి అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, బుక్కపురం మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మహబూబాబాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితంతువులు, వికలాంగులు,మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 13 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా సదస్సు కు ముఖ్యమంత్రి అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రానున్నారు కావున జిల్లా లో ఉన్న పెన్షన్ దారులు అధికంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు కాళ్లు లేని, కళ్ళు లేని ,చేతులు లేని, గొంతులేని ,ఎంతోమంది వికలాంగుల బాధలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోని తరుణంలో వారి బాధలు చూసి వికలాంగుల హక్కుల సాధనకై వికలాంగుల హక్కుల పోరాట సమితి %ఎన్టూా% ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడిందని ఆ ఉద్యమంతోనే మనదేశంలో ఎక్కడలేని పింఛన్ తెలుగు రాష్ట్రాలలో సాధించామని ఇంకా అనేక ప్రధానమైనటువంటి డిమాండ్లు నెరవేర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.గవికలాంగుల ఫెన్షన్ 3000 నుండి 6000 రూపాయల పెంపుతమ డిమాండ్ లను నెరవేర్చకుంటే ప్రభుత్వానికి



రాజకీయంగా తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %ఎన్టూా% జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, VHPS రాష్ట్ర కార్యదర్శి వినోద్ రెడ్డి, వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఎంఎస్ పి యాకన్న, ఇరుగు రవి, కపిల్ దేవ్, రాము సోమార్పు లింగయ్య మాదిగ మధు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## బోడగుట్ట ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

**మంచినీటి సమస్యపై స్పందన ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్**



తొలి సమయం వరంగల్ కాజీపేట, జూలై 9

కాజీపేట ప్రాంతం 47వ డివిజన్ బోడగుట్టలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు కాంగ్రెస్ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్ పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తన తండ్రి 5వ వర్ధంతి సందర్భంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిల్ లారెన్స్ పాఠశాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు .ప్రధానోపాధ్యాయురాలు డి. యశోద, ఉపాధ్యాయులు ఆర్. సిహెచ్. నితిన్, ఎస్.జి.టి. టీచర్లు మాట్లాడుతూ పాఠశాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ట్యాప్ వాటర్ పూర్తిగా పనికిరావని, పిల్లల ఆరోగ్య భద్రత కోసమై పక్క గ్రామం నుండి మిల్లర్ వాటర్ తెప్పిస్తున్నామని వెల్లడించారు.ఈ సమస్య పరిష్కారానికి పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ విషయంపై స్పందించిన సిరిల్ లారెన్స్ మాట్లాడుతూ, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, విద్యార్థులకు నాణ్యమైన మంచినీరు అందించేలా తానే ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్, మాజీ అధ్యక్షులు దొంగల కుమార్, ఇమ్మడి రవి, సిల్వేరు మల్లికార్జున్, సిరి పాక కుమార్, గబ్బెడ ఎల్లేష్, బిదారి రాజేందర్, మాతంగి స్వామి, కొంకటి శరత్, బండి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా హనుమకొండలో బీఆర్ఎస్ కార్మిక విభాగం నిరసన ర్యాలీ

తొలి సమయం హనుమకొండ జులై 9

దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణలో భాగంగా, సార్వత్రిక సమ్మె సందర్భంగా హనుమకొండ ఏకశిలా పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్మిక విభాగం - BRTU నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు నాయిని రవి, ఇంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బీజేపీ మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. వారు పేర్కొన్న విషయాలు ఇలా ఉన్నాయి:కార్మికులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలు రద్దు చేయబడి, నాలుగు లేబర్ కోడ్లు (Labor Codes) తీసుకురావడం వల్ల కార్మికుల ప్రాథమిక హక్కులు పోతున్నాయన్నారు.కనీస వేతనం, పని గంటలు, భద్రత, వంటి అంశాల్లో తీవ్ర అన్యాయం



జరుగుతోందని, అసంఘటిత రంగం పూర్తిగా నష్టపోతోందని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం, భవన నిర్మాణ కార్మికుల విషయంలో ప్రభుత్వం సరైన వేతనాలు, పనిదినాలు ఇవ్వడం లేదని ఆరోపించారు."ఈ నూతన లేబర్ కోడ్లు అమలులోకి వస్తే భావితరాల కార్మికులకు హక్కులే ఉండవు. మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తల ప్రయోజనాల కోసమే పనిచేస్తోంది. కార్మిక లోకానికి ఇది ఘోరమైన అన్యాయం," అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, %+ఔవీజ% డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు సోధా కిరణ్,ఇమామ్ ఖాన్, సుంకు నర్సింగ్, ఇమ్మడి రజిత రాజు, కార్మిక నాయకులు శివ కుమార్, పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్మిక విభాగ ప్రతినిధులు ఈ నిరసనలో పాల్గొన్నారు.రెగ్యులర్ కార్మిక హక్కుల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్లను ఉపసంహరించుకుని కార్మిక లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# కళాశాలలో త్వరితంగా మౌలిక వసతుల కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద - గీసుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్



**తొలి సమయం వరంగల్ జులై 9**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం గీసుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన మౌలిక సదుపాయాలు, చేపట్టుటకుప్రతిపాదించిన మరమత్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి వాతావరణంలో విద్య బోధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులకు రూ.1.36 కోట్ల నిధులు మంజూరు కాగా, అందులో గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 8.2 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, ఆయా పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ కళాశాలలో విద్యార ్థులకు గణితం సైన్స్, తెలుగు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులను చదువులో రాణిం చటానికి ప్రోత్సహిస్తూ పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయని విద్యార ్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, టిజీ ఈడబ్ల్యూఐడిసి అసిస్టెంట్ ఇంజనీర్ మురలీకృష్ణ, తహాసిల్దార్ రియాజోద్దీన్ ప్రిన్సిపల్ శోభా దేవి తదితరులు పాల్గొన్నారు.

# అడవి తల్లి ముద్దుబిడ్డ సీతక్క జన్మదిన వేడుకలు

## గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు

**తొలిసమయం గంగారం జులై 09**

సమ్మక్క - సారలమ్మ దిక్కార వారసత్వాన్ని , కొమరం భీమ్ పోరాట తత్వాన్ని పుణికిపుచ్చుకున్న అడవి తల్లి ముద్దుబిడ్డ సీతక్క అని గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు అన్నారు.బుధువారం గంగారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పుట్టినరోజు వేడుకలను గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ కోసమే పరితపించి పనిచేస్తున్న నాయకురాలు సీతక్క అని కరోనా మహమ్మారి వైరస్ ప్రపంచ దేశాల్లో ప్రాణాలు తీస్తుంటే ఒక ములుగు నియోజ కవర్గంలో ఆనాటి ఎమ్మెల్యే సీతక్క ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర వస్తువులు సరుకులు మెడిసిన్ కిట్లు పంపిణీ చేశారు... ప్రజలకు ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు అక్క అని పిలుస్తే చాలు ఆప్యాయంగా మాట్లాడు తుంది అండగా ఉంటుంది భగవంతుని అనుగ్రహం తో ..నిండు నూరేళ్ళు ఆయురా రోగ్యాలతో ఉండాలని వారి సేవలు ప్రజలకు ఉండాలని మనసారా కోరుకుంటూ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొమరయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్,మాజీ



జడ్పిటిసి ఈసం రమ సురేష్,మాజీ వైస్ యంపిపి ముడిగ వీరభద్ర పోతయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు ధనసరి సారయ్య, ప్రధాన కార్యదర్శి బాలు నాయక్, బ్లాక్ సభ్యుడు బోడ బోజ నాయక్, కోమట్లగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు అక్క పెల్లి సాంబయ్య, మహిళా అధ్యక్షులు ఈసం నర్సక్క ఎస్టి సెల్ అధ్యక్షులు సేవాలాల్, యూత్ ప్రధాన కార్యదర్శి ఈసం అశోక్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రజా నాయకురాలు సీతక్క

**కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య**

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క జన్మదిన వేడుకలు**



**తొలిసమయం కొత్తగూడ జులై 09**

ప్రజా నాయకురాలు సీతక్కఅని కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు .బుధువారం కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పుట్టినరోజు వేడుకలను కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వజ్జ సారయ్య మాట్లాడుతూ. .సీతక్క ఆనాడు ఉద్యమంలో ఉన్న ..నిన్న ప్రతిపక్షంలో ఉన్న..నేడు అధికారంలో ఉన్న.. బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ కోసమే పరితపించి పనిచేస్తున్న నాయకురాలు .. కరోనా మహమ్మారి వైరస్ ప్రపంచ దేశాల్లో ప్రాణాలు తీస్తుంటే ఒక ములుగు నియోజకవర్గంలో ఆనాటి ఎమ్మెల్యే సీతక్క ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర వస్తువులు సరుకులు మెడిసిన్ కిట్లు పంపిణీ చేశారు... ప్రజలకు ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు అక్క అని పిలుస్తే చాలు ఆప్యాయంగా మాట్లాడుతుంది అండగా ఉంటుంది భగవంతుని అనుగ్రహం తో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని వారి సేవలు ప్రజలకు ఉండాలని మనసారా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. సుంకరబోయిన మొగలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు .లావణ్య వెంకన్న జిల్లా నాయకులు. బానోత్ విజయ రూప్సింగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి.బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి.పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి.కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ.ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి .బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్.హలవత్ సాలుకే సురేష్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ. బుర్కా పుష్పలత నరేందర్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ 2.వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు.బోడ ఈరియా నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు.వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు.కాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ ప్రధాన కార్యదర్శి. చొప్పరి కుమార్, అనిల్ సాయి, బీరెల్లి సతీష్.మెకానిక్ కృష్ణ. సారంగపాణి, వెంకన్న,సిరిగిరి సురేష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలు మండలాలకు విస్తరించండి

## మొహ్మద్ గౌస్



**తొలిసమయం, కొత్తగూడెం, జులై 09 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న మెగా ఆధార్ క్యాంపుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.అధిక సంఖ్యలో ప్రజలు క్యూ లైన్లలో గంటల తరబడి నిలబడుతుండడంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మైనారిటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మొహ్మద్ గౌస్ మెగా ఆధార్ క్యాంపును కలెక్టరేట్‌తో పాటు ప్రతి మండలంలోనూ రెండురోజుల పాటు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మండలంలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తే అవి మరింత ప్రభావవంతంగా సాగుతాయని ఎక్కువ మందికి సేవలు అందుతాయని ఆయన సూచించారు. ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే తమ అభిప్రాయమని గౌస్ తెలిపారు

# టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా తృతీయ మహాసభలు

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఎమ్మెల్సీ ఎల్ రమణ**

**ఎమ్మెల్యేలు డాక్టర్ యం సంజయ్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధర్మపురి రోడ్డులో గల సుమంగళి గార్డెన్లో బుధవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జగిత్యాల జిల్లా తృతీయ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ దివ్యాంగుల ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ ప్రజా సమస్యలను పత్రికల ద్వారా ప్రచురిస్తూ ప్రభుత్వం ద్వారా పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ దివ్యాంగుల ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు అనుబంధ)జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న షీ టీమ్ ఇన్స్పెక్టర్ సుజాత షీ టీం బృందం



**తొలి సమయం వరంగల్ జులై 9**

హనుమకొండ లోనీ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో మహిళల పట్ల ఆకతాయిల ఇబ్బందులు పేడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకున్న షీ టీం బృందం నేటి సాయంత్రం సమయంలో రెక్కీ నిర్వహించి 6 మంది ఆకతాయిలను పట్టుకొని తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఇదే విషయంపై రెక్కీ నిర్వహించి ఆకతాయిలకు పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చిన షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా వాట్సాప్, ఇంస్ట్రాగ్రామ్, ఫేసుబుక్, సామజిక మధ్యమాలలో గాని ఎలాంటి పరంగా అయినా మహిళలపై అలా చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు నాయ్యం జరిగెలాగా చూస్తూ మరియు మహిళలపై ఏ లాంటి సంఘటనలు జరిగిన షీ టీమ్ ని సంప్రదించాలని కోరారు ఏమైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు 8712685257 8712685142 8712685270.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, యాదగిరి, కానిస్టేబుల్స్ రాంరెడ్డి,ఇమ్రాన్,వంశీకృష్ణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గాల్ని బలిచ్చే నాలుగు

# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇ శ్రీశైలం



**తొలిసమయం కొత్తగూడ జులై 09**

పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు వెంటనే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇ శ్రీశైలం మండిపడ్డారు.బుధువారం దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్ సంఘం ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న ఆధ్వర్యంలో భారత కార్మిక సంఘాల సమైక్య, ఐఎఫ్టియు, అంగన్వాడి, ఆశ వర్కర్స్, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం , అఖిల భారత రైతు సంఘం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐఎఫ్టియు, టి యు సి ఐ, బిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి కొత్తగూడ అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి ఈసందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇ శ్రీశైలం,ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఏఐఎఫ్టియు, సిపిఐ ఎంఎల్, బుర్ర ఆనంద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, టి యు సి ఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులుపూనెం ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంస్కీం వర్కర్లు ఐన ఆశ, అంగన్వాడి, వంట కార్మికులకు, ఇతర అన్ని వర్గాల కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ఉండేందుకే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం ముందుకు తెచ్చిందని ఆరోపించారు. బడా కార్పొరేట్లు పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి ఇచ్చే లేబర్ కోడ్లనువెంటనే రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వంకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఎనిమిది గంటల పని విధానానికి బదులు 10 గంటల పని విధానాన్ని నిర్ణయం చేస్తూ ఇచ్చిన జి వో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచి సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత రంగ కార్మికులకి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి. కార్మికులందరికీ సామాజిక భద్రతను ఏర్పాటు చేయాలి. నాలుగు లేబర్ కోడ్స్ అమలవడం వల్ల కార్మికులందరికీ సంఘాలు పెట్టుకున్న స్వేచ్ఛ ఉండదని జీతం పెంచమని అడిగే హక్కు ఉండదని ఉద్యోగ భద్రత ఉండదని సంఘాలని లేకుండా రద్దు చేస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా యధావిధిగా అమలు చేయకుండా వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న, మోటర్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు భూక్యరామ్ సింగ్, పి వై యల్ మండల కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, అంగన్వాడి టీచర్, ఆయలు, సోమలక్ష్మి, సరిత, లక్ష్మి, తిరుపతమ్మ, శ్రీలత, యాకమ్మ, లక్ష్మి, సరోజన, వెంకటమ్మ, కొత్తగూడసర్కిల్ నుండి సమ్మక్క, స్వప్న, రేవతి, బుచ్చమ్మ, జయసుధ, రాధా, ఎం శ్రీలత, కే నాగమణి, కే విజయ, నీలమ్మ, శ్రీకాళ , కల్తి రమణయ్య, మల్లేష్, పూనం రవికుమార్, హైమద్ పాషా టిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి భానోత్ నెహ్రూ , రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు..

### -చిన్నారి మెదడు శస్త్ర చికిత్స కోసం ఓ తండ్రి ఆవేదన

**హైదరాబాద్ - బాచుపల్లి, జులై 09**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో నివాసముండే సంఘీ సందీప్ కూతురు 7 సంవత్సరాల శ్రద్ధ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు గాయం కావడంతో హైదర్ నగర్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు ఆపరేషన్ కి 10 లక్షల వరకు ఖర్చవుతుంది అని హాస్పిటల్ వర్గాలు తెలియజేయగా తండ్రి సందీప్ తనకంత స్తోమత లేదు అని చిన్నారి ఆపరేషన్ కోసం దాతలు ఎవరైనా ముందుకు వస్తారని చిన్నారి తండ్రి సందీప్ చిన్నారి ప్రాణాలని కాపాడమని వేడుకుంటున్నాడు.తండ్రి సంఘీ సందీప్ గూగుల్ పే(లేదా)ఫోన్ పే ఫోన్ నెంబర్.o91 96764 99860

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

**-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదుల**

**-మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక.**

**-నూతన కమిటీ అధ్యక్షుడిగా తడక నర్సింహా.**



**మహేశ్వరం జులై 09**

టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం న్యాయ పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు.మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీ**

టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా తడక నర్సింహ,కార్యదర్శిగా కోర్వీ సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాందాస్, మిద్దింటి ప్రభాకర్,మీసాల శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులుగా పార్లకుర్ల వెంకటేష్,మారమోనీ ప్రశాంత్, కోశాధికారిగా రాజు, ప్రచార కార్యదర్శిగా రాజేశ్వరిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ రిపోర్టర్లు గణేష్ ,సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు శ్రీరాములు,శేఖర్, ఆంజనేయులు,చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో కదం తొక్కిన కార్మికులు

**-నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి**

**-భారీ సంఖ్యలో హాజరైన కార్మికులు**

**-సుందరయ్య పార్క్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ**




**మిర్యాలగూడ, జులై 09**

కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేసుకోవాలని కార్మిక నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక సుందరయ్య పార్క్ నుండి బస్టాండ్ రాజీవ్ చౌక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడులను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న 29 లేబర్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనం కోసం కార్మికులు బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారని హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి,. రవి నాయక్, బావాండ్ల పాండు, ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సయీద్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎన్. నాగయ్య, నాయకులు చాంద్ పాషా, శివ కుమార్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి,టిఎన్టియుసి నాయకులు అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ సర్కార్ లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**మంథని, జులై 09**



రేవంత్ సర్కార్ రెడ్డి జీవో నెంబర్ 282 ను వెనక్కి తీసుకోవాలి. బూడిద గణేష్ (వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి). కార్మిక సంఘాలు దేశవాప్త సమ్మెకు ఇచ్చిన పిలుపులో భాగంగా మంథనిలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి రాజ్యాంగ విరుద్ధంగా అప్రజా స్వామ్యంగా కార్మికులకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని అన్నారు. ఈ లేబర్ కోడ్లు అమలయితే కార్మికులు కట్టు బానిసలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం భాగస్వామ్యం అవుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినాలుగా మార్చుతూ జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే నరేంద్ర మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 282ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రభుత్వాలు దిగచ్చేవరకు పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావురవి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజ్ కుమార్ నాయకులు చిప్పకుర్తి చందు ఎడ్ల పెల్లి రాజయ్య సుగుణ కనకలక్ష్మి సునీత మల్లీశ్వరి రాజేశ్వరి జ్యోతి కొమురయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎగుమతి,దిగుమతి లారీ ఓనర్స్ పై పెను భారంగా మారుతుంది

**-రవాణా రంగంలో లారీలదే ప్రధాన పాత్ర**

**-అలాంటి రంగాన్ని కనుమరుగవ్వకుండా కాపాడుకోవాలి**

**-ఆవేదన వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా**

**నల్గొండ,జులై 09**




నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో చాంద్ పాషా మాట్లాడుతూ ఈరోజు నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలనీ చేస్తున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ తరపున పూర్తి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి సంఘం కూడా కార్మికుల సంతోషం కోసమే పాట పడుతుందని అన్నారు. కానీ నేడు రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఎగుమతి, దిగుమతులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.గతంలో ఎగుమతి,దిగుమతి చేసినందుకుగాను కార్మికులకు ఛాయ్ పైసలు అనేది 20 లేదా 30రూపాయల వరకు ఇచ్చేది కానీ రాను రాను పరిస్థితి తీవ్ర రూపం దాల్చి ఒక టన్నుకు 100 నుంచి 150 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు.దీనివలన లారీ ఓనర్స్ గా ఆర్థికంగా నష్టపోతున్నాము.

ఎన్నో వ్యయ ప్రయాసలకు వొర్చి డీజిల్ ధరలు పెరిగిన, ఇన్సూరెన్స్ లు, టోల్ గేట్లు, రోడ్ టాక్స్ అన్ని రేట్లు పెంచి మమ్మల్ని ఆర్థికంగా కుంగదిస్తున్నారు. డబ్బులు లేక అప్పులు చేసి భూములు తాకట్టు పెట్టి లారీలనుకొని రవాణా రంగంలో మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తుంటే ఈరోజు మా పరిస్థితి చూస్తుంటే దయనీయంగా మారింది.ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా లారీ ఓనర్స్, డ్రైవర్స్ పై కనికరం చూపి ఎగుమతి దిగుమతి మరియు ఇన్సూరెన్స్ టాక్స్ తదితర వాటిపై తక్షణమే సుంకాన్ని తగ్గించి భారం కాకుండా చూసి మేము మా కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండే విధంగా చర్యలకు తీసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక శాఖ మంత్రి కి వినతి పత్రాన్ని కూడా అందివ్వనున్నట్లు తెలిపారు. కార్మిక సంఘ నాయకులు కార్మికులు కూడా ఆలోచన చేసి ఎగుమతి దిగుమతులపై డిమాండ్లను తగ్గించి మా లారీ ఓనర్స్ పై భారాన్ని తగ్గించి ఎల్లవేళలా రవాణా రంగంలో కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. గతంలో మా రాష్ట్ర అధ్యక్షులు మంచిరెడ్డి రాజేంద్ర రెడ్డి గారు కూడా ఎగుమతి దిగుమతి విషయంలో పెద్ద ఎత్తున రాష్ట్ర మొత్తం తిరిగి ఏ విషయంపై గత ప్రభుత్వంలో ఉన్న కార్మిక శాఖ మంత్రి కి లేబర్ కమిషనర్ గారికి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది కాని వారి నుంచి ఎలాంటి స్పందన లేదు మరల కూడా అందరికీ త్వరలోనే వినతి పత్రాలు అందిస్తాము. వాణిజ్య రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మా లారీ అసోసియేషన్ యాజమాన్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి లారీ యాజమాన్యాన్ని కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఆవుల మధు,గోనె నాగరాజు,గుంజ గురుస్వామి,ఇస్మాయిల్,వేముల మహేష్,గుంజ వెంకటేష్,లారీ డ్రైవర్లు,యజమానులు పాల్గొన్నారు.

# కుమారుడి జ్ఞాపకార్థంగా పుస్తకాలు, కుర్చీలు పంపిణీ






**మహబూబాబాద్, జులై 09,**

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న పిల్లలకు మరియు ఉపాధ్యాయులకు ఒక నోట్ బుక్,పుస్తకం,పెన్ను బహుకరించడమే కాక ఇగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామపంచాయతీకి, సబ్ స్టేషన్,హెల్త్ సబ్ సెంటర్ కు కుర్చీలు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి, మాట్లాడుతూ పిల్లలు ఈత కోసమని చెరువులోకి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవడం చాలా బాధాకరం,పిల్లలు తమ తల్లిదండ్రులకు చెప్పకుండా ఎవరు కూడా బయటికి వెళ్ళొద్దని ఎందుకంటే పిల్లలు కోసమే తల్లిదండ్రులు నిత్యం పరిటాపిస్తూ వారిని కాపాడుకుంటారు ఇలాంటి సందర్భం లో తల్లిదండ్రులు కు చెప్పకుండా పోవడంతో ఎన్నో రకాలైన ఇబ్బందులకు గురవుతూ తమ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని తల్లిదండ్రులుగా ఇసంపెల్లి సంధ్య సాయికుమార్ బాధపడుతూ మరి తమ కుమారుని జ్ఞాపకార్థంతో తమ కుమారునితో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఒక నోట్ బుక్,ఒక పుస్తకం, పెన్ను జ్ఞాపకార్థంగా బహుకరించడం జరిగింది. మరొకసారి పిల్లలకు చేతులెత్తి దండం పెడుతూన్న ఎవరు కూడా తల్లిదండ్రులు తెలియకుండా ఇంట్లో నుండి వెళ్లకుడదని, పిల్లల భవిష్యత్తు కార్య నిర్వహణకు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని చేతులెత్తి దండం పెడుతూ తెలియజేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమములో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంతన్ రామరాజు, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు కమ్మగాని కృష్ణమూర్తి, సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు,టిజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ దీర్,సాక్షి రిపోర్టర్ యాకాంబరం, రిలయన్స్ స్టోర్ మేనేజర్ బొడ్డు మహేందర్,కళాకారుడు మిట్టగడుపుల భరత్, వెంకన్న,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఈ దారి యమపురికి రహదారి..

**- ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు**

**- గర్భిణీ స్త్రీలు ప్రయాణించాలంటే వనికి పోవాల్సిందే**

**- అనంతారం గేట్ రోడ్డు నుంచి బోడంపహాడ్ వరకు రోడ్డు మొత్తం గుంతల మయం**

**- అధికారులారా ప్రజాప్రతినిధులారా మాపై కరుణ చూపండి : బోడంపాడు గ్రామస్తులు**





**రంగారెడ్డి జిల్లా, జులై 09 :**

ప్రభుత్వాలు మారుతున్నాయి, అధికారులు మారుతున్నారు కానీ బోడంపహాడ గ్రామం రోడ్డు మాత్రం మారడం లేదు.గత 15 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు ఇది. కాని గత ప్రభుత్వం లో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్లు వేస్తామని అన్నారు. కానీ నేటి వరకు అవుసేలేదు.ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రభుత్వము వచ్చి సంవత్సరంన్నర కావస్తుంది నేటి వరకు ఇప్పుడున్న ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.వాహన దారులు అవైపు వెళ్ళంటే వణికిపోతు, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. రోడ్లు మరి అధ్వానంగా అడుగడుగునా గుంతల మయం మారడంతో ప్రజలు ఆ రోడ్డుపై ప్రయాణించడంతో తీవ్రమైన వెన్ను నొప్పులు మరియు ఇతర అనారోగ్య బారిన పడుతున్నారు.

ఒక బస్సు లేదు అత్యవసరం పడితే ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే అంబులెన్స్ రావడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.దాదాపు నాలుగు వేల జనాభా కలిగిన గ్రామం అయినా గాని అధికారులు పదేపదే నిర్లక్ష్యం వహిస్తున్నారు.అదేవిధంగా వాహనాలు కూడా పెద్ద ఎత్తున దెబ్బతింటున్నాయి, గత కొన్ని సంవత్సరముల నుంచి అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు ఎన్నోసార్లు విన్నవించినా కూడా స్పందన కరువైంది.గ్రామ ప్రజలకు రోడ్డు బాగా లేక ఎక్కువ యాక్సిడెంట్ జరిగి ఎక్కువ జరిగింది మరియు మరింత మంది చనిపోయారు చాలామందికి తీవ్ర గాయలపాలయిన ఘటనలు లేకపోలేదు అందుకనే ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వంలో అయినా రోడ్డు బాగుచేసి ప్రజల ప్రాణాలను కాపాడాని కోరుతున్న వాహనదారులు, స్థానికులు.

# నిరీక్షణలో మహ నీయుల విగ్రహాలు

**- ఘనతకు గౌరవం ఆలస్యం చెయ్యొచ్చు, కానీ తక్కువ చెయ్యకూడదు - విగ్రహాల ముసుగు తొలిగేదెప్పుడు..?**

**- ఐదు నెలలుగా ఆవిష్కరణ కోసం ఎదురుచూస్తున్న మహనీయుల విగ్రహాలు**

**- కాలం కరిగిపోయింది, కవర్లు చిరిగిపోయాయి... కానీ ముసుగు మాత్రం ఇంకా తొలగలేదు**

**షాద్‌నగర్, జులై 09**

షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురు గా నెలకొన్న మహనీయుల విగ్రహాలు, ఐదు నెలలుగా ఆవిష్కరణ వేళ కోసం నిరీక్షణలోనే ఉన్నాయి.

ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా కూడా, ఇప్పటి వరకు అధికారుల నుంచి స్పందన లేకపోవడం విచారకరం. ముసుగు కప్పిన విగ్రహాలు, క్రమంగా చిరిగిపోతున్న కవర్ల మధ్యగా తనంతట తానే బయటపడే ప్రయత్నం చేస్తున్నట్లే కనిపిస్తున్నాయి.ఘనతకు గౌరవం ఆలస్యం చెయ్యొచ్చు, కానీ తక్కువ చెయ్యకూడదు” అనే సందేశాన్ని మహనీయులే మౌనంగా మనకు చెబుతున్నట్టుంది. ఈ విగ్రహాలు ప్రతీరోజూ ప్రజాప్రతినిధులు, అధికారులు లోపలికి వెళ్లి వచ్చే ప్రతి క్షణం –“మా ఆవిష్కరణ ఎప్పటికి?” అని అడుగుతున్నట్లు…“మీ చేతుల్లో విరామం ఎందుకు?” అని నిలదీయుతున్నట్లు…ఒకప్పుడు దేశానికి మార్గదర్శకులై వెలుగు లందించిన వారు, ఇప్పుడు ముసుగుల కిందే కదలకుండా కనిపించకుండా మిగిలిపోవడం అది వాళ్ళ ఘనతకే అవమానం కాదా? ఇప్పటికైనా పాలకులు స్పందించాలి. కనీసం కళాత్మకంగా రూపొందించిన ఆ విగ్రహాలకు గౌరవంగా ఆవిష్కరణ జరపాలి. లేకపోతే “వారి సందేశాల కంటే మన నిర్లక్ష్యం గొప్పదా?” అనే ప్రశ్న ప్రజల నోటి వెంట అలముకుంటుంది. ప్రజలు ఎదురు చూస్తున్నారు. విగ్రహాలు కూడా ఎదురుచూస్తున్నాయి.ఇప్పుడు గౌరవించకపోతే ఇతిహాసం ఆలస్యం చేసిన చేతులను మర్చదు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101